
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





కొడంగల్: పొంగిపొర్లుతున్న తిమ్మాయిపల్లి వాగు

వైభవంగా కాళికాదేవి శోభాయాత్ర



తాండూరు, జూలై 22(ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డు మార్గంలో కొలువైన కాళికాదేవి అమ్మవారి శోభాయత్ర మంగళవారం శోభాయమానంగా జరిగింది. బోనాల ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని సోమవారం అర్ధరాత్రి వరకు పురవీధుల గుండా వర్షంలో సైతం ఊరేగింపు నిర్వహించారు. కళాకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యువకుల విన్యాసాలు, కేరింతల మధ్యన ఉత్సవ ఊరేగింపు కొనసాగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బస్వరాజ్; ఈవో నరేందర్, కమిటీ సభ్యులు శివకుమార్, వెంకటేష్, నరహరి, అర్చకులు విజయ్ కుమార్ స్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు రాము, సాయిపూర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



కొత్తకుంటను ఆధునికీకరిస్తాం

7

రూ.3 కోట్లతో త్వరలో పనులు

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



వణికించిన వాన

చెరువులను తలపించిన రోడ్లు, కాలనీలు



తాండూరు పట్టణంలోని మార్కండేయ కాలనీలో..

రాకపోకలకు ఇబ్బందులు

పరిగి డివిజన్‌లో పలు చోట్ల ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. పరిగి, దోమ, కులకచర్ల, చౌడాపూర్, పూడూరు మండలాల్లో భారీ వర్షం కురిసింది. మున్సిపాలిటీ పరిధిలోని బీసీ, పాత పరిగిలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. రోడన్నీ నీటితో నిండిపోవడంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాగులు వంకలు పొంగిపొర్లాయి. కులకచర్ల, చౌడాపూర్, దోమ ప్రాంతాల్లో పంట పొలాల్లో భారీగా వరద నీరు చేరింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో జనం ఇబ్బందులు పడ్డారు.

వర్షపాతం వివరాలు (మి.మీలో)

దౌల్తాబాద్	106.8
యాలాల	80.0
కులకచర్ల	79.5
కొడంగల్	76.9
దోమ	67.0
పరిగి	64.0
దుద్యాల	54.0
పెద్దేముల్	49.9
పూడూరు	45.1
బొంరాస్‌పేట్	39.3
చౌడాపూర్	39.0
మర్పల్లి	26.0
మోమిన్‌పేట్	22.0
ధారూరు	20.0
వికారాబాద్	14.5

వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు కుండపోత వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో కురిసిన వానకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. వేలాది ఎకరాల పంటలు నీట మునిగాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. లోతట్టు ప్రాంతాలు, పలు చోట్ల రోడ్లు చెరువులను తలపించాయి. తాండూరు పట్టణంలో భారీ వరదకు ద్విచక్ర వాహనం కొట్టుకుపోయింది. మార్కండేయ కాలనీ నీటితో నిండిపోవడంతో దాదాపు 12 గంటల పాటు ప్రజలు బయటికి రాలేని పరిస్థితి. పలు చోట్ల ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ఇబ్బందులు పడ్డారు. జీవన్గి కాగ్నానది చెక్‌డ్యాం అలుగుపారింది. ప్రధానంగా తాండూరు, దౌల్తాబాద్, కొడంగల్, యాలాల్, దోమ, దుద్యాల్, పెద్దేముల్, పూడూరు, కులకచర్ల, పరిగి మండలాల్లో భారీగా వర్షం కురిసింది. అత్యధికంగా తాండూరు మండలంలో 111.8 మి.మీ. వర్షపాతం నమోదైంది.

ఇళ్లలోకి భారీగా చేరిన వరద నీరు

వేలాది ఎకరాల్లో నీట మునిగిన పంటలు

అలుగు పారిన జీవన్గి కాగ్నానది చెక్‌డ్యాం

జలకళను సంతరించుకున్న చెరువులు, కుంటలు

అత్యధికంగా తాండూరులో 111.8 మి.మీ. వర్షపాతం

పొంగిపొర్లిన డ్రైనేజీలు

తాండూరు/పరిగి/కొడంగల్/ బొంరాస్‌పేట్/దౌల్తాబాద్/ బషీరాబాద్/ వికారాబాద్, జూలై 22(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది వర్షకాలం సీజన్‌లో నెలన్నర తర్వాత జోరు వర్షం కురిసింది. రోడ్లు చెరువులను తలపించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. వరద నీరు డ్రైయిన్‌లలో పొంగి పొర్లింది. తాండూరు- హైదరాబాద్ రోడ్డుపై మోకాలు లోతు వరకు నీరు నిలిచింది. ద్విచక్ర వాహనం కొట్టుకుపోగా, వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. తాండూరు పట్టణంలో సాయిపూర్ ప్రభుత్వ నం.1 స్కూల్ వద్ద కొత్తగా వేసిన సిమెంట్ రోడ్డు చెరువును తలపించింది. సావుకార్‌పేట్ కాళోజీ పార్కు పక్కన డ్రెయినేజీ పొంగిపొర్లడంతో ఇళ్లలోకి

మిగతా 8వ పేజీలో...



జీవన్గి కాగ్నానది చెక్‌డ్యాం వద్ద ఉధృతంగా పారుతున్న అలుగు



బషీరాబాద్: కాశీంపూర్ సమీపంలో నీట మునిగిన పత్తి చేను

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు తిలోదకాలు!

భూగర్భ డ్రైనేజీ నిర్మాణంలో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం

ఇసుకకు బదులుగా పూర్తిగా డస్ట్ వినియోగం

గాలికి వదిలేసిన నిర్మాణాల క్యూరింగ్

ఎప్పుడు కూలుతుందోనని స్థానికుల ఆందోళన

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ఘట్‌కేసర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న పలు నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. లక్షల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన పనులు నాసిరకంగా చేపడుతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెతి చూడటం లేదు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలోని ప్రధాన రోడ్డులో రూ.10 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. కాగా, ఇక్కడ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇసుకకు బదులుగా డస్ట్‌తో నిర్మాణం పూర్తి చేస్తున్నాడు. ఇదేంటిని ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొండని బెదిరింపులకు

మిగతా 8వ పేజీలో...



దత్తాత్రేయ కాలనీలో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ



వినియోగిస్తున్న డస్ట్

విచారణ జరిపించాలి



ఎదులాబాద్ రోడ్డు నుంచి ఎన్ఎఫ్‌సీ నగర్‌కు వెళ్లే రోడ్డులో దత్తాత్రేనగర్ కాలనీలో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యతను పూర్తిగా వదిలేశారు. ఇసుకకు బదులుగా డస్ట్‌ను వినియోగిస్తున్నారు. ఈవిషయన్ని స్థానిక మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

-బొక్క సుధాకర్‌రెడ్డి, బొక్కోనిగూడ



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, అధికారులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి

మేడ్చల్, జూలై 22(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలు శాఖల మంత్రులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూ భారతి, వనమహోత్సవం, రెసిడెన్షియల్ పాఠశాలల్లో వసతులపై కలెక్టరు వివరించారు. సంక్షేమ హాస్టళ్లను సందర్శిస్తూ వసతులను పరిశీలించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తున్నట్లు వివరించారు.

విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్/కొడంగల్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మలేరియా, డెంగీ తదితర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లో వ్యవసాయం, ఆరోగ్యం, ఇందిరమ్మ ఇళ్లు, శానిటేషన్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాలు, గురుకులాల్లో తాగునీటి వసతి, పరిశుభ్రత, నాణ్యమైన సరుకుల వినియోగం, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషన్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ ఎరువుల దుకాణంలో యూరియా అందుబాటులో ఉందన్న అంశాన్ని రైతులకు

మిగతా 8వ పేజీలో...

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరికే అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. మంగళవారం సంక్షేమ పథకాల అమలుపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలు శాఖల మంత్రులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం కింద భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి దిశగా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లాలో వృతిపరమైన కోర్సుల్లో శిక్షణకై ఐటీఐ, ఏటీసీలలో అత్యధిక ప్రవేశాలకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఈత, తాటి చెట్ల మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలలను గుర్తించాలని అధికారులకు సూచించారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, ఎం.సుధీర్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్షచౌదరిలతో పాటు వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లాలో కొత్తగా 24 స్కూళ్లు

కుందన్‌పల్లిలో ప్రారంభం



స్కూల్‌ను ప్రారంభిస్తున్న డీఈవో విజయకుమారి

మేడ్చల్, జూలై 22(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో నూతనంగా 24 ప్రాథమిక పాఠశాలలు మంజూరైనట్లు జిల్లా విద్యాధికారి విజయకుమారి తెలిపారు. ఇందులో భాగంగా మొదట కీసర మండలం కుందన్‌పల్లి రామలింగేశ్వరస్వామి కాలనీలో మంగళవారం ఓ పాఠశాలను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. మరో 10 పాఠశాలల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు త్వరలోనే వాటిని కూడా ప్రారంభించనున్నట్లు డీఈవో వివరించారు. 20 మంది విద్యార్థులు ఉన్నచోట నూతన పాఠశాలను ఏర్పాటు చేయాలని ఇటీవల ప్రభుత్వం జీవో జారీ చేసిన విషయం విదితమే. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 24 ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు. నూతన పాఠశాలల ఏర్పాటు కోసం భవనాలు లేకపోవడంతో, కమ్యూనిటీ హాల్స్ ప్రభుత్వ భవనాలు, ఇతర శాఖలకు చెందిన భవనాలను విద్యాశాఖ అధికారులు గుర్తిస్తున్నారు. అద్దె భవనాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎటువంటి విధి విధానాలు రాకపోవడంతో ప్రభుత్వ భవనాలను గుర్తించడం అధికారులకు తలనొప్పిగా మారింది. ఈ నెలాఖరులోగా జిల్లాలో మరి కొన్ని నూతన పాఠశాలలను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు.

యూరియాకు ఇండెంట్ పెట్టాం

ధారూరు ఏవో సూర్యప్రకాశ్





ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ధారూరు, జూలై22(ఆంధ్రజ్యోతి):యూరియా నిల్వల కోసం ఇండెంట్ పెట్టామని, బుధవారం సరిపడా యూరియా వస్తుందని, రైతులకు పంపిణీ చేస్తామని ధారూరు మండల వ్యవసాయ అధికారి సూర్యప్రకాశ్ వివరించారు. 'యూరియా కోసం బారులు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి దిన పత్రికలో మంగళవారం ప్రచురితమైన వార్తపై స్పందించిన ఆయన వివరణ ఇచ్చారు. ధారూరు పీఏసీఎ్‌కు 500 బస్తాలు, హరిదాసుపల్లి పీఏసీఎస్‌కు 500 బస్తాలు, మోమిన్‌కుర్దు ఏఆర్ఎస్‌కేకు 560 బస్తాల యూరియా అవసరమని ఇప్పటికే ఇండెంట్ పంపించామన్నారు. ఈ నెల ఇప్పటికే ధారూరు పీఏసీఎస్‌లో 1000 బస్తాలు, హరిదాసుపల్లి పీఏసీఎస్‌లో 1000 బస్తాలు, మోమిన్‌కుర్థు ఏఆర్ఎస్‌కే లో 910 బస్తాల యూరియా పంపిణీ చేసినట్లు వివరించారు. కాగా, ధారూరులోని మన గ్రోమోర్‌లో 437 బస్తాల యూరియా అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. రైతులు యూరియాను ఒకే సారి కాకుండా, దఫాలుగా పంటలకు వేసుకోవాలని ఆయన సూచించారు.

స్టాక్ అయిపోతేనే..

గతంలో అవసరమున్నంత యూరియా, డీఏపీ, ఇతర ఎరువుల నిల్వల కోసం ఇండెంట్ పెట్టేవారు. కాని ఈ సారి ఒక లారీ యూరియా వస్తే ఆ యూరియా పూర్తిగా అమ్మకమై స్టాక్ అయిపోనట్లు విక్రయ కేంద్రాల నిర్వాహకుల నుంచి లెటర్ తీసుకుని వ్యవసాయ అధికారులు మార్క్‌ఫెడ్‌కు ఇండెంట్ పెడుతున్నారు. దీంతో రైతులకు యూరియా సకాలంలో సరిపడా రావటం లేదని సమాచారం. కాగా, రెండు గ్రామాలున్న హరిదాసుపల్లి పీఏసీఎస్‌కు, 38 గ్రామాలున్న ధారూరు పీఏసీఎస్‌కు ఒకే రకమైన ఎరువుల ఇండెంట్ పెట్టటంతో సమస్య తలెత్తుతుందని రైతులు వాపోతున్నారు.

గోడౌన్లకు భూమి కేటాయించని తహసీల్దార్

● అధికారి తీరుపై సొసైటీ చైర్మన్ ఆవేదన


మాట్లాడుతున్న చైర్మన్ రాంరెడ్డి

ఘట్‌కేసర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ సహకార సంఘం గోడౌన్ల నిర్మాణానికి ప్రభుత్వం అమోదం తెలిపినా స్థానిక అధికారులు స్పందించడం లేదని ఘట్‌కేసర్ సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న చందంగా ఘట్‌కేసర్ తహసీల్దార్ తీరుందని వాపోయారు. రైతుల సౌకర్యానికి సంబంధించిన అంశాన్ని తేలికగా తీసుకోవడం సరికాదన్నారు. గత అక్టోబరులో సొసైటీ పాలకవర్గం, రైతుల కలిసి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్‌కు గోడౌన్ల నిర్మాణం కోసం విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. ఆయన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు సమస్యను వివరించారన్నారు. గోడౌన్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారన్నారు. ఇందుకు సొసైటీ ఫీజు సైతం చెల్లించాలని సూచించారన్నారు. ఎదులాబాద్ పరిధి సర్వే నంబరు 1,089లో 5.20 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని అధికారులు నిర్ణయించారు. జాగ డాక్యుమెంట్లను సీసీఎల్‌ఏ నుంచి తెచ్చి అందజేసినా తహసీల్దార్ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయామని చెప్పారు. తహసీల్దార్ స్పందించకుంటే రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించాడు. ఇదే విషయమై తహసీల్దార్ రజని వివరణ కోరగా ఆమె స్పందించలేదు.

'మాన్సూన్' యాక్షన్ ప్లాన్ అమలేది?

● కంట్రోల్ రూమ్, స్పెషల్ టీంలను ఏర్పాటు చేయని అధికారులు

తాండూరు, జూలై 22(ఆంధ్రజ్యోతి):కలెక్టర్ ఆదేశించినా సీడీఎంఏ చెప్పినా తాండూరు మునిసిపల్ అధికారుల్లో మార్పు రావడం లేదు. వర్షాకాలం వరద ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను చేపట్టేందుకు ఏట జూన్‌లో 'మాన్సూన్ యాక్షన్‌ప్లాన్‌ను అమలు చేస్తారు. ఈ మేరకు గత రెండేళ్ల మున్సిపాలిటీలో ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ యేడాది మాత్రం మున్సిపాలిటీలో కంట్రోల్ రూమ్ గానీ, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌ల ఏర్పాటుకు గానీ చర్యలు తీసుకోలేదు. 12గంటల పాటు ఒక టీమ్ అందుబాటులో ఉండేలా రెండు టీమ్‌లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ బృందాలకు వాటర్‌ప్రూఫ్ జాకెట్లు, ఫస్టెయిడ్ కిట్లు, ఆటో, ట్రాక్టర్లు అందుబాటులో ఉంచాలి. దీని కోసం ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. గత సోమవారం నుంచి మంగళవారం తెల్లవారు జాము వరకు భారీ వర్షంతో కాలనీలు జలమయ్యాయి. క్విక్ రెస్పాన్స్ టీంలతో అవసరం మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ముగిసిన 'శివ మహాపురాణం'


శివ మహాపురాణం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, స్థానిక భక్తులు

తాండూరు, జూలై 22(ఆంధ్రజ్యోతి): తాండూరు రాజస్థానీ మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన 'శివ మహ పురాణం' కార్యక్రమం మంగళవారం ముగిసింది. రాజస్థానీయుల సంప్రదాయం ప్రకారం ఐదు రోజులు ఈ కార్యక్రమాన్ని తాండూరులోని గగ్రాని గార్డెన్స్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. జైపూర్ పండిత్ మదన్మోహన్‌స్వామి ప్రవచనాలు, ధార్మిక ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. భక్తి సంకీర్తనలతో మహిళలు అలరించారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజస్థానీ మహిళా మండలి అధ్యక్షురాలు కిరణ్‌మన్మోహన్ సార్డా, కార్యదర్శి వర్షాకైలాస్, కోశాధికారి కల్పనఆనంద్ రాఠీ, హేమగోవింద్ సోని, వైజయంతిభగవాన్‌దాస్, రాధికామధుసూదన్, రీతూసంజయ్, ప్రోగ్రామ్ నిర్వాహకులుగా కుంజ్ బిహారిసోనీ, దీపక్ గగ్రాని, సంజయ్ సోని, మన్మోహన్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతనిస్తాం


కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

మంచాల, జూలై22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు చేయూతనందిస్తామని జనసందేశ్ ఫౌండేషన్ చైర్మన్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. మంచాల ప్రభుత్వ పాఠశాలలో దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ చేశారు. లచ్చిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు విస్తృతం చేస్తామని చెప్పారు. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి దన్నె బాషయ్య, ఎంఈవో రాందాస్, వైద్యశిబిరం నిర్వాహకులు భిక్షపతి, కో-ఆర్డినేటర్ అశ్వాల బాల్‌రాజ్, ఓరుగంటి శ్రీనివాస్, హెచ్‌ఎం రూబియానా, నారాయణరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆలయంలోకి వరద రాకుండా కాలువ ఏర్పాటు



మేడ్చల్ టౌన్, జూలై 22(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పట్టణ 4వ వార్డు కిష్టాపూర్‌లోని ఎల్లమ్మ ఆలయంలోకి వర్షం నీరు చేరుతోంది. దీంతో వరద నీరు మళ్లించేందుకు మున్సిపల్ అధికారులు కాలువ తవ్వించారు. ఇటీవలి వర్షానికి ఎల్లమ్మ ఆలయంలో వర్షం నీరు చేరి ఆలయం నీటి మునిగింది. దీంతో భక్తులకు ఇబ్బందులు కలగడంతో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోయారు. దీంతో వారు ఆలయం వద్దకు వర్షపు నీరు చేరకుండా ప్రత్యేకంగా కాలువను ఏర్పాటు చేశారు.

ప్రహరీల్లేని ప్రభుత్వ పాఠశాలలు

● స్కూళ్ల ఆవరణలో పశువులు, గొర్లుమేకల సంచారం
● స్థలాలకు రక్షణ కరువు ● విద్యార్థులు, టీచర్ల ఇబ్బందులు
● నిర్మాణానికి చొరవచూపని అధికారులు, ప్రజాప్రతినిధులు


విశాలంగా భవనం నిర్మించినా ప్రహరీ కట్టని కడ్తాలలోని బాలుర ఉన్నత పాఠశాల

ఆమనగల్లు, జూలై 22(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు అనేక చోట్ల ప్రహరీలు, గేట్లు లేక పశువులు, గొర్లుమేకలు పాఠశాలల ఆవరణలో సంచరిస్తున్నాయి. రూ.లక్షలు వెచ్చించి పాఠశాలల భవనాల, గదుల నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వం ప్రహరీల నిర్మాణాలపై దృష్టిపెట్టడం లేదు. గ్రామాలు, తండాల పాఠశాలల సంగతి ఎలా ఉన్నా ఉన్నత పాఠశాలలకు సైతం ప్రహరీ గోడలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల పరిధిలో 78 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. 54 ప్రాథమిక, 9 అప్పర్ ప్రైమరీ, పది ఉన్నత, రెండు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలున్నాయి. అన్ని పాఠశాలల్లో కలిపి


ప్రహరీకి నోచుకోని ఆమనగల్లు కస్తూర్బా గాంధీ పాఠశాల

4,250 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే పాఠశాలల ప్రహరీల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, అధికారులకు స్థానికులు విన్నవిస్తున్నా స్పందన లేదు. ఏటా కొన్ని పాఠశాలల్లో అదనపు గదులు నిర్మిస్తున్నా ప్రహరీల నిర్మాణంపై మాత్రం పట్టించుకోవడం లేదు. హరితహారం కార్యక్రమంలో పాఠశాలల ఆవరణల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కష్టపడి మొక్కలు పెంచినా కాంపౌండ్‌వాల్స్ లేక మొక్కలు పశువులకు ఆహారంగా మారాయి. పాఠశాల సామగ్రికి సైతం రక్షణ లేకుండా పోయింది. కొన్నిచోట్ల గ్రామస్తులు పాఠశాలల ఆవరణలోనే మలమూత్ర విసర్జన చేస్తున్నారు. ప్రహరీల నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నా నిధులు విడుదల కావడం లేదు. కడ్తాల జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు ఏడేళ్ల క్రితం మూడెకరాల స్థలంలో విశాలంగా భవనం నిర్మించినా ప్రహరీ నిర్మించలేదు. దీంతో స్కూల్ స్థలానికి రక్షణ లేకుండా పోయింది. ఆమనగల్లు కస్తూర్బా పాఠశాలకు కూడా ప్రహరీ లేక కోతులు, పశువులు సంచరిస్తూ విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే గ్రామాలు, తండాల్లోని ప్రాథమిక పాఠశాలల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. ప్రహరీలు లేక కొన్ని చోట్ల పాఠశాలల స్థలాలు సైతం కబ్జా అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు పాఠశాలలకు ప్రహరీల నిర్మాణానికి నిధుల మంజూరుకు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాంపౌండ్ వాల్స్ నిర్మించాలి



ప్రహరీ గోడలు లేని అన్ని పాఠశాలలకు వెంటనే కాంపౌండ్ల వాల్స్‌ను నిర్మించాలి. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి. ప్రభుత్వం కోట్ల రుపాయలు వెచ్చించి పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటుతోంది. కాగా ప్రహరీలు లేక నాటిన మొక్కలకు రక్షణ లేకుండాపోయింది. ప్రహరీలు లేని కారణంగా పాఠశాలల ఆవరణను అశుభ్రంగా మారుతున్నారు. ప్రభుత్వం ప్రహరీల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి.

\- క్యామ శ్రీకాంత్, ఏబీవీపీ నాయకుడు, కడ్తాల్

ప్రభుత్వానికి నివేదించాం



ఆమనగల్లు మండలంలోని మూడు ప్రాథమిక, కేజీబీవీ పాఠశాలకు ప్రహరీలు లేవు. ఆయా పాఠశాలలకు ప్రహరీల నిర్మాణం గురించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ఉన్నతాధికారులకు సైతం సమస్యపై నివేదించాం. ఎమ్మెల్యే, ఎంపీలను కలిసి నిర్మాణాల గురించి విన్నవించగా సానుకూలంగా స్పందించారు. నిధులు విడుదలైతే ప్రహరీలు నిర్మిస్తాం.

\- పాండు, ఎంఈఓ, ఆమనగల్లు

రాష్ట్రంలో పారదర్శక పాలన


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జూలై 22(ఆంధ్రజ్యోతి): పేదల ఆర్థికాభివృద్ధి, ఆత్మగౌరవం పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పేదలు ఆనందంగా ఉంటే ఓర్వలేని విపక్షాలు విషప్రచారానికి ఒడిగడుతున్నాయని ఆరోపించారు. ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో మంగళవారం ఆయన పర్యటించి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతీ హామీని ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. పేదలకు ఇళ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో రూ.600కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చేరువలో ఉన్న కల్వకుర్తి ప్రాంతం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాసుపత్రులను తీర్చిదిద్ది వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి, నాయకులు కొండల్‌రెడ్డి, ఓంప్రకాశ్‌రెడ్డి, యాదయ్యగౌడ్, జగన్, సాయిరెడ్డి, అంజన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్



వికారాబాద్, జూలై 22(ఆంధ్రజ్యోతి): రాజ్యసభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను సోమవారం రాత్రి ఢిల్లీలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నాలాలు, కల్వర్టులను పునరుద్ధరించాలి

ఘట్‌కేసర్, జూలై 22(ఆంధ్రజ్యోతి):ఘట్‌కేసర్‌లోని పాత జాతీయ రహదారి కింద ఉన్న నాలాలను, కల్వర్టులను పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్‌లోని ఓఆర్‌ఆర్ చౌరస్తా నుంచి మాధవరెడ్డి రైల్వే వంతెన వరకు 2.2కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం, వెడల్పు కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. ఘట్‌కేసర్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు నిజాం కాలం నుంచి అప్పటి జాతీయ రహదారి కింద ఉన్న నాలాలు, కల్వర్టులను ఆక్రమించడంతో 2020లో వరదలొచ్చి ఘట్‌కేసర్ జలదిగ్బంధమై నష్టం సంభవించిందని తెలిపారు. ఘట్‌కేసర్‌లో ఆరు కల్వర్టులు ఉన్నట్లు ఫిర్యాదులో వివరించారు. 1997లో రోడ్డు విస్తరణ సమయంలో కొన్ని కల్వర్టులను ఆక్రమించారని తెలిపారు. ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున ఆక్రమణకు గురైన నాలాలను, కల్వర్టులను పునరుద్ధరించి వరద రాకుండా చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో వివరించారు.

అక్రమంగా మద్యం విక్రయం.. రూ.లక్ష జరిమానా

శంకర్‌పల్లి, జూలై 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అనుమతిలేకుండా మద్యం విక్రయించడంతో పాటు బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రూ.లక్ష జరిమానా విధించిన ఘటన శంకర్‌పల్లి మండలంలోని మోకిలలో మంగళవారం చోటుచేసుకుంది. చేవెళ్ల ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపిన వివరాల ప్రకారం.. మోకిల రెవెన్యూ పరిధి కేకే దాబాను ముక్తార్ అలీ అనే వ్యక్తి కొంతకాలంగా నిర్వహిస్తున్నాడు. అందులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడు. దాడి చేసి ముక్తార్ అలీపై కేసు నమోదు చేసి గత నెలలోనే శంకర్‌పల్లి తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేసినట్లు తెలిపారు. ముక్తార్ అలీ బైండోవర్ నిబంధనలు అతిక్రమించడంతో రూ.లక్ష జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ చెప్పారు. ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్వర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఇవ్వండి


ఆందోళన చేస్తున్న ఇళ్ల లబ్ధిదారులు

పెద్దేముల్, జూలై 22(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఇవ్వాలని లబ్ధిదారులు తహసీల్దార్‌తో మొరపెట్టుకున్నారు. గొట్లపల్లికి చెందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ఇసుక అవసరం ఉందని, ఇసుక పర్మిట్లు కావాలని తహసీల్దార్ వెంకటేశ్‌ప్రసాద్‌ను కోరారు. తాము పర్మిట్ ఇచ్చినా వాగు నుంచి రైతులు ఇసుక తోడుకోనివ్వడం లేదని తెలిసిందని, ఇదే విషయమై చాలా మంది ఫిర్యాదులు చేస్తున్నారని అధికారి చెప్పారు. రైతులు ఇసుక తోడుకోనివ్వకుంటే పర్మిట్లు వృథా అవుతాయి కాబట్టి రెండు మూడు రోజులు ఆగాలన్నారని లబ్ధిదారులు వాపోయారు. ఇసుక లేకుంటే ఇళ్లు ఎలా నిర్మించుకోవాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

రేపటి నుంచి రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు


ఎదులాబాద్ రంగనాయకస్వామి ఆలయం

ఘట్‌కేసర్ రూరల్, జూలై 22(ఆంధర జ్యోతి): ఎదులాబాద్‌లోని గోదా సమేత శ్రీ మన్నారు రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు రేపటి (గురువారం) నుంచి ఈ నెల 31 వరకు జరుగుతాయని ఆలయ ధర్మకర్తలు మంగళవారం తెలిపారు. ఈ నెల 24న విశ్వక్సేనారాధన, పుణ్యాహ:వచనం, మత్సంగ్రహణం, అంకురార్పణ, ఆరగింపు, 25న నిత్యవిధి, ధ్వజారోహణం, భేరిపూజ దేవతాహ్వానం, 26న నిత్యవిధి, శేషవాహన సేవ, హనుమంత వాహనసేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 27న అశ్వవాహన సేవ, గజవాహన సేవ, 28న గరుడ వాహనసేవ, గోదాదేవి తిరునక్షత్రం గోదారంగనాకయస్వామి కల్యాణం, 29న నిత్యవిధి, దివ్య విమాన రథోత్సం ఉంటాయని తెలిపారు. 30న మహాపూర్ణాహూతి, దేవతోద్వాసన, ద్వాదశారాధన, శ్రీ పుష్పయాగం, గాం. దోళి ఉత్సవం, చక్రతీర్థం, 31స్వామి వారి ఘటాభిషేకం మహదాశీర్వచన కార్యక్రమాలుంటాయని ఆలయ వంశస్తులు వివరించారు.

కందనెల్లి సబ్ సెంటర్‌లో టీబీ పరీక్షలు


టీబీ పేషంట్లకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్న వైద్యులు

పెద్దేముల్, జూలై22(ఆంధ్రజ్యోతి):కందనెల్లి గ్రామంలోని సబ్‌సెంటర్‌లో మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యాన టీబీ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ బుచ్చిబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి ఎక్స్‌రేల కోసం ప్రభుత్వ జిల్లా సుపత్రికి పంపించామని తెలిపారు. టీబీ వ్యాధి నిర్ధారణైతే 6నెలలు ఉచిత మందులు, పోషణ కోసం ప్రభుత్వం తరఫున నెలకు వెయ్యి ఇస్తామని చెప్పారు. టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు డాక్టర్ ప్రమోద్‌కుమార్, రసూల్, సూపర్‌వైజర్ పుష్పలత, సుగుణ, ఏఎన్‌ఎం స్వప్న పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల అందజేత


బ్యాగులను అందజేస్తున్న దాతలు

చేవెళ్ల, జూలై 22(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతలు చేయూతనివ్వడం అభినందనీయమని గొల్లపల్లి, ధర్మసాగర్ పాఠశాలాల హెచ్‌ఎంలు స్వామి, ఉషారాణి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు జీఎస్సీ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ జి.చందు బ్యాగులు, స్టేషనరీ అందించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రోగికి మాజీ ఎంపీపీ పరామర్శ

కేశంపేట, జూలై 22(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామానికి చెందిన బైకని బాలమ్మ తీవ్ర అనారోగ్యానికి గురై షాద్‌నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కేశంపేట మండల మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్ మంగళవారం ఆసుపత్రికి వెళ్లి బాలమ్మ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. అలాగే ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మాజీ ఎంపీపీ వెంట బీఆర్‌ఎస్ యువ నాయకుడు పోచమోని రమేష్ తదితరులు ఉన్నారు.

రోడ్డును కట్‌చేసిన వ్యక్తికి జరిమానా

శంకర్‌పల్లి, జూలై 22(ఆంధ్రజ్యోతి):శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధి రామంతపూర్ వార్డులో కొత్తగా వేసిన సీసీ రోడ్డును జానంపేట రాములు మున్సిపాలిటీ నుంచి అనుమతి తీసుకోకుండా కట్ చేశాడు. దీంతో మున్సిపల్ అధికారులు మంగళవారం రామంతాపూర్ వార్డును సందర్శించి అనుమతి లేకుండా సీసీ రోడ్డు తవ్విన రాములుకు మున్సిపల్ అధికారులు రూ.20వేల జరిమానా విధించారు. రోడ్డు కట్ చేయాలంటే అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

నాగాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

ఘట్‌కేసర్ రూరల్, జూలై 22(ఆంధ్రజ్యోతి):ఎదులాబాద్ వంజరివాడలోని నాగాలయంలో మంగళవారం విగ్రహ ప్రతిష్ఠాపనను వైభవంగా నిర్వహించారు. ఉదయం నాగదేవత ఆలయంలోని పుట్టకు పూజలు చేసి పాలు, పండ్లు సమర్పించారు. అనంతరం నాగదేవత విగ్రహాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య గ్రామానికి చెందిన సాల్వేరు రమేష్ దంపతులు ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కీసరగుట్ట ఆలయ కమిటీ సభ్యుడు అమరేందర్, సామల నవీన్ పాల్గొన్నారు.


పుట్టకు పూజలు చేస్తున్న బొట్టు రమేష్ దంపతులు

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి


రాచులూరులో మొక్కలను నాటుతున్న నర్సిరెడ్డి, అధికారులు

కందుకూరు, జూలై 22(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సరక్షంచే బాధ్యత తీసుకోవాలని మైనింగ్ ఎండీ నర్సిరెడ్డి, ఎఫ్‌ఆర్‌వో పి.భావన అన్నారు. మంగళవారం రాచులూరులో ఉన్న రాక్ శాండ్ మినరల్ ప్రైవేట్ కంపెనీ ఆధ్వర్యంలో వన మహోత్సవాన్ని నిర్వహించారు. 500 మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గతంలో చెట్లు అధికంగా ఉండడం వలన వర్షాలు సకాలంలో కురిసేవని గుర్తుచేశారు. సాగు, వెంచర్ల ఏర్పాటుతో చెట్లను తొలగించారన్నారు. వాతావరణ కాలుష్యంతో సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రతీ సంవత్సరం ఒక్కొక్కరు ఐదు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. రాక్ శాండ్ మినరల్స్ ఎండీ పి.పూర్ణచంద్, పీఆర్వో డీఎస్.దీక్షితులు పాల్గొన్నారు.


బంగారం దుకాణాదారులు అప్రమత్తంగా ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ పందిరి పరశురాం

ఘట్‌కేసర్ రూరల్, జూలై 22(ఆంధ్రజ్యోతి): బంగారం, పాన్ బ్రోకర్ దుకాణాదారులు అప్రమత్తంగా ఉండాలని సీఐ పరశురాం అన్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం చోరీలపై అవగాహన కల్పించారు. ఇటీవల సూర్యాపేట్‌లో బంగారం దుకాణంలో జరిగిన చోరీ గురించి వివరించారు. సెంట్రల్ లాకింగ్ సిస్టం, స్మోక్ అలారం సిస్టం, 24/7 సెక్యూరిటీ, డబుల్ గ్రిల్ కలిగిన కిటికీలు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్, బంగారం, పాన్ బ్రోకర్ దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

» చివరి రోజు విశేష హోమాలు



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పురోహితులు

కొడంగల్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): కలియుగ వైకుంఠ శ్రీనివాసుడి పవిత్రోత్సవాలు గోవింద నామస్మరణతో ముగిశాయి. రెండేళ్లకోసారి నిర్వహించే పవిత్రోత్సవాల్లో భాగంగా స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. చివరి రోజు మంగళవారం విశేష హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ కల్వ సుజాత, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వేణుకుమార్, ఆలయ ధర్మకర్తలు, ఈవో రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



వికారాబాద్‌లో ఘనంగా బోనాలు

వికారాబాద్, జూలై 22(ఆంధ్రజ్యోతి): వికారాబాద్‌లోని ఆయా వార్డుల్లో మంగళవారం బోనాల వేడుకలను నిర్వహించారు. ఎన్నెపల్లిలో రెండో రోజు మైసమ్మకు బోనాలు సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఎన్నెపల్లిలో మాజీ కౌన్సిలర్ అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమాల్లో గ్రామపెద్దలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



పరిగిలో ఫలహార బండి ఊరేగింపు



పరిగి,జూలై 22 (ఆంధ్రజ్యోతి): పరిగిలో మంగళవారం రాత్రి పోచమ్మ తల్లి ఫలహార బండి ఊరేగింపును నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, ఆట, పాటలతో మధ్య ఊరేగించారు. మాజీ సర్పంచ్ తెలుగు మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమానికి ప్రజలకు భారీగా హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్

తెలంగాణ హక్కులను కాలరాస్తున్న సీఎం

వికారాబాద్, జూలై 22(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర హక్కులను కాలరాస్తూ ఏపీ రాష్ట్ర నీటి దోపిడీకి అనుకూలంగా మాట్లాడుతున్నారని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ ఆరోపించారు. మంగళవారం వికారాబాద్ బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నుంచి 200టీఎంసీల గోదావరి నీటని రాయలసీమకు తరలించుకునేందుకు నిర్మించతలపెట్టిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు రేవంత్‌రెడ్డి మద్దతు తెలుపుతున్నారన్నారు. గోదావరి, కృష్ణా నదుల యాజమాన్య బోర్డులు, కేంద్ర జల సంఘం అనుమతుల్లేకుండా ప్రాజెక్టు నిర్మించొద్దన్నారు. అయితే ఏపీ సీఎం చంద్రబాబునాయుడు చట్టాన్ని తుంగలో తొక్కుతూ బనకచర్ల ప్రాజెక్టుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన బీజేపీ సైతం వారికే సహరిస్తోందన్నారు. ప్రాజెక్టుకు నిధులు సమకూరుస్తోందని తెలిపారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. చంద్రబాబు, బీజేపీలకు లొంగిపోయి వారికే సహకరిస్తున్నారన్నారు. ఈ ప్రమాదాన్ని బీఆర్ఎస్ ముందేపసిగట్టి బనకచర్లకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిందని, బీఆర్ఎస్ ఒత్తిడితో రేవంత్‌రెడ్డి ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నట్లు కేంద్రానికి లేఖల డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. ఆంధ్ర రాష్ట్ర జల దోపిడీని అడ్డుకొని, తెలంగాణ జల వాటాను కాపాడుకునేలా ముందుకువెళ్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో 85శాతం పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును చేపట్టక వికారాబాద్ జిల్లాలో 3లక్షల ఎకరాలకు నీరందే పనులు నిలిచిపోయాయన్నారు. జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్న రేవంత్‌రెడ్డి వెంటనే పాలమూరు-రంగారెడ్డి పనులను ప్రారంభించకుంటే రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం విశ్వభారతి డిగ్రీ బనకచర్ల ప్రాజెక్టు కడితే జరిగే నష్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు గోపాల్, జిల్లా కో-ఆర్డినేటర్ మహిపాల్, వికారాబాద్, చేవెళ్ల, కొడంగల్, తాండూరు, పరిగిల ఇన్‌చార్జిలు మంచన్‌పల్లి సురేష్, గణపురం శాంతికుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, భాను, రవికుమార్, నాయకులు బాలరాజ్, రవిశంకర్, సిద్ధిఖి, మహేశ్, సుభాన్, కృష్ణ, సంతోష్, వరుణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకయ్య

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

శంకర్‌పల్లి, జూలై 22(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య తెలిపారు. మంగళవారం మండల పరిషత్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో గ్రామాలు, పట్టణ కేంద్రాల్లో అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ యోగేశ్, తహసీల్దార్ సురేందర్, డీటీ బాలకృష్ణరెడ్డి, గిరిజ పాల్గొన్నారు.

ప్రజాపాలనతో గ్రామాల్లో ప్రగతి



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

ఆదిభట్ల, జూలై 22(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ప్రజాపాలనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల పరిధి తులేకలాన్‌లో రూ.40లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకలు ప్రజలకు చేరేలా అధికారులు చొరవ తీసుకొని అర్హులందరికీ పథకాలువర్తింపజేయాలన్నారు. తులేకలాన్‌కు సుమారు కోటీన్నర నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్, నాయకులు శశాంక్‌రెడ్డి, పాండు, అంజయ్య, కృష్ణ, మహేందర్, జంగయ్య, తేజ, కిరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన నాయకులు

చేవెళ్ల, జూలై 22(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం ముడిమ్యాల్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ గోనె కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలో హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వారితో హరీశ్ మాట్లాడుతూ.. కార్యకర్తలు, నాయకులు పార్టీ కోసం మరింత ఉత్సాహంగా పని చేయాలని సూచించారని నాయకులు పేర్కొన్నారు. హరీశ్‌ను కలిసినవారిలో నాయకులు శశిపాల్, శేరిరాజు, ఆరిఫ్, మాధవరెడ్డి, సాయికిరణ్, నందు, శ్రీకాంత్, శివకుమార్, రజినికాంత్, శ్రీకాంత్, కళ్యాణ్ ఉన్నారు.



హరీశ్‌రావుతో చేవెళ్ల బీఆర్ఎస్ నాయకులు

రూ.3కోట్లతో కొత్తకుంటను ఆధునికీకరిస్తాం

● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



కొత్తకుంటలో గంగమ్మతల్లికి హారతిస్తున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జూలై 22(ఆంధ్రజ్యోతి): పరిగి శివారులోని కొత్తకుంటను రూ.3కోట్లతో మినీ ట్యాంకుబండ్‌గా మారుస్తామని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కొత్తకుంటకు ఇటీవల రూ.30లక్షలతో మరమ్మతులు చేయడంతో ఇటీవలి వర్షాలతో అలుగు పారుతోంది. మంగళవారం ఎమ్మెల్యే, స్థానిక నాయకులతో కలిసి గంగమ్మ తల్లికి కొబ్బరికాయ, పూలతో హారతిచ్చారు. ఆయన మాట్లాడుతూ.. పరిగికి ఈశాన్యాన నెలకొన్న కొత్తకుంటతో వాస్తు దృష్ట్యా పట్టణ ప్రజలకు ఎంతో మంచిదన్నారు. 32ఏళ్లుగా ఎవరూ పట్టించుకోలేదని, తాను రెండోసారి ఎమ్మెల్యే కావడం, కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో కొత్తకుంట దశ తిరిగిందన్నారు. కుంటను మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. కొత్త కుంట ఎఫ్‌టీఎల్ పరిధి 29ఎకరాల్లో చుట్టూ ఫెన్సింగ్ వేయిస్తానని తెలిపారు. కట్టను, అలుగు వెడల్పు చేస్తామన్నారు. కట్టంపై సిమెంట్ ప్లాట్‌ఫామ్, వాకింగ్ ట్రాక్, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పరిగిని పర్యాటక కేంద్రంగా మారుస్తానని తెలిపారు. పిల్లలు, వృద్ధులు ఆహ్లాదరంగా సేదతీరేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తానని హామీ స్పష్టం చేశారు. పరిగికే తలమానికంగా నిలిచేలా కుంట బ్యుటిఫికేషన్ పనులు చేపడుతామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, తహసీల్దార్ వెంకటేశ్వరి, ఎంపీడీవో కరీం, ఏఎంసీ చైర్మన్ పరశురాంరెడ్డి, డీసీసీ వైస్‌చైర్మన్ ఎం.లాల్‌కృష్ణ, కార్యదర్శి కె.హన్మంత్‌ముదిరాజ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఎ.కృష్ణ పాల్గొన్నారు.

కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. క్యాంప్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలోని మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల కింద రూ.కోటిన్నర చెక్కును, అనంతరం రేషన్‌కార్డులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కోరారు. పరిగిలో ఇంటిగ్రేటెట్ స్కూల్‌ను, రూ.32 కోట్లతో ఆస్పత్రి నిర్మాణాన్ని చేపడుతామని తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీవో, మెప్మా డీపీ రవికుమార్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఐ ప్రసంగంపై విమర్శలు

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాయలంలో ఎమ్మెల్యే హాజరైన కార్యక్రమంలో పరిగి సీఐ శ్రీనివాస్‌రెడ్డి చేసిన ప్రసంగంపై విమర్శలొచ్చాయి. ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిపై తలెత్తిన వివాదంపై సీఐ మాట్లాడడం దుమారం లేపింది. సీఐ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆస్పత్రుల వద్ద అల్లర్లు, గొడవలు, దాడులుచేస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. దీంతో ఒక అధికారిగా ప్రజలు, బాధితుల పక్షాన మాట్లాల్సింది పోయి కార్పోరేట్/ప్రైవేట్ ఆస్పత్రుల తరఫున వకాల్తా పుచ్చుకోవడం ఏమిటని పలువురు అన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి



మాట్లాడుతున్న గోపాల్‌రెడ్డి

శంషాబాద్, జూలై 22(ఆంధ్రజ్యోతి): రిటైరైన ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను వెంటనే పూర్తిస్థాయిలో చెల్లించాలని తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.గోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. శంషాబాద్‌లోని సంఘ కార్యాలయంలో మంగళవారం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో సగమే చెల్లిస్తోందని, అరకొర డబ్బుతో రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు ప్రైవేట్‌లో నగదు రహిత వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, నర్సింగ్‌రావు, శంకర్ సింగ్, టెలీశ్వరయ్య, పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మంత్రికి పార్టీ శ్రేణుల ఘన స్వాగతం



శ్రీధర్‌బాబుకు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

నందిగామ, జూలై 22(ఆంధ్రజ్యోతి): ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం షాద్‌నగర్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి-ఆర్థిక ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నందిగామలో ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రం నుంచి షాద్‌నగర్‌కు మంత్రి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్‌లు ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగ నర్సింలు, జిల్లెల్ల రాంరెడ్డి, కృష్ణ, కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, కావలి క్రిష్ణ, శ్రీశైలం, శివ, బుచ్చయ్య పాల్గొన్నారు.

8 కిలోల గంజాయి పట్టివేత

» నలుగురు నిందితుల అరెస్టు

ఘట్‌కేసర్ రూరల్, జూలై 22(ఆంధ్రజ్యోతి): గంజాయి తరలిస్తున్న నలుగురు నిందితులను పోచారం ఐటీ కారిడార్ పోలీసులు అరెస్టు చేసి 8 కిలోల గంజాయిని, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గుట్టుచప్పుడు కాకుండా గంజాయి రవాణా చేస్తున్న విషయం తెలుసుకున్న పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సోమవారం రాత్రి అన్నోజి గూడ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో రెండు బైక్‌లను తనిఖీ చేయగా 8కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి విచారించగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రాకు చెందిన మకపాశ చంద్రశేఖర్(21), బడ్డిపుడి అభిరామ్(21), షేక్ సోహేల్ (20)లుగా తేలింది. కొత్తగూడెం జిల్లా, రామవరం నుంచి చల్లూరి రవికాంత్ వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి కాప్రా పరిసర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. కాగా, రవికాంత్‌ను మంగళవారం ఉదయం అరెస్టు చేశారు. వారి నుంచి రెండు బైకులు, 8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకునున్నారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

పేదలందరికీ ఆహార, ఆరోగ్య భద్రత కార్డులు

» మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కేఎల్లార్



మాట్లాడుతున్న కె.లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జూలై 22(ఆంధ్రజ్యోతి): ప్రతీ పేద కుటుంబానికి ఆహార, ఆరోగ్య భద్రత కార్డులను అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు రాష్ట్రంలో ప్రభుత్వం అర్హులందరికీ రేషన్‌కార్డులను పంపిణీ చేయనుందన్నారు. అలాగే కార్మికులకు రేవంత్‌రెడ్డి సర్కార్ ఆరోగ్య బీమా కల్పిస్తోందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు రూ.10లక్షల వరకు ఖర్చయ్యే చికిత్స, రేషన్‌కార్డుల ద్వారా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. పేదలు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ఆయా కార్యాలయాలకు వెళ్లి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనుందన్నారు. కాంగ్రెస్ సర్కారుకు పెరుగుతున్న ప్రజాదరణను ఓర్వలేకే బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మడం లేదన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేసేందుకు కాంగ్రెస్ నాయకులు ముందుండాలని పిలుపునిచ్చారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మున్సిపాలిటీలను గ్రేటర్‌లో కలపొద్దు

» ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి

ఆదిభట్ల, జూలై 22(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లాలోని శివారు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో కలుపుతామని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం సరికాదని బీఆర్ఎస్ నాయకులు పల్లె శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ.. జిల్లాలోని శివారు ప్రాంత మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్‌లో కలిపితే ప్రజలు వివిధ రకాల ఇబ్బందులకు గురవుతారన్నారు. 2018లో మున్సిపాలిటీగా ఏర్పడిన ఆదిభట్ల ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోందన్నారు. ఇక్కడ గ్రామీణ వాతావరణం ఉన్న వార్డులు ఉన్నాయన్నారు. గ్రేటర్‌లో విలీనం చేస్తే నీటి, ఇంటి పన్నులు విపరీతంగా పెరుగుతాయన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించి మున్సిపాలిటీల విలీనాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ పల్లె శ్రీకాంత్‌గౌడ్, కృష్ణ, మహేందర్ తదితరులు ఉన్నారు.

హామీలను అమలు చేస్తున్నాం

» ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



బషీరాబాద్‌లో ప్రొసీడింగ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

బషీరాబాద్/యాలాల, జూలై 22(ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే అర్హులందరికీ రేషన్‌కార్డు ఇస్తామని చెప్పామని, ఆ హామీ మేరకు అర్హులకు కార్డులు ఇస్తున్నామని అన్నారు. మంగళవారం బషీరాబాద్‌లోని రైతు వేదికలో 558 మందికి రేషన్‌కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్లాడుతూ.. రేషన్‌కార్డుల కోసం పేదలు ఏళ్ల తరబడి ఎదురుచూసినా గత బీఆర్ఎస్ పాలకులు పట్టించుకోలేదన్నారు. అందరూ సన్నబువ్వ తినాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం ఇస్తున్నారని చెప్పారు. గ్యారంటీల అమల్లో భాగంగా త్వరలోనే కొత్తగా ఫించన్లు, పేద మహిళలకు రూ.2,500, భూమిలేని నిరుపేదలకు నెలకు రూ.వెయ్యి వంటి పథకాలను అమలు చేస్తామన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత మండలాన్ని రూ.400 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ షాహీదాబేగం, ఎంపీడీవో తిరుమలస్వామి, ఏఎంసీ, సొసైటీ చైర్మన్లు జి.మాధవరెడ్డి, ఎ.వెంకట్‌రాంరెడ్డి, వైస్ చైర్మన్లు అజయ్‌ప్రసాద్, చందర్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ ఎస్.వెంకటేష్, నాయకులు రామునాయక్, కలాల్ నర్సింహులు, శాంతి, అట్కారి సతీష్, రాజవర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, బి.శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, మాణిక్‌రావు, శ్రీహరి, నరేష్‌చౌహాన్ పాల్గొన్నారు. యాలాల రైతు వేదికలో రేషన్‌కార్డులను, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పంపిణీ చేశారు. రేవంత్‌రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని చెప్పారు. రేషన్ కార్డుల జారీ నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. మండలంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, నాయకులు అక్బర్‌బాబ, సత్యనారాయణ, రఘుమారెడ్డి, హన్మంతు పాల్గొన్నారు.



ఫరూఖ్‌నగర్ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఖద్దర్ వేసుకుంది కలెక్షన్లకు కాదు

సామాజిక సేవకు ప్రజలిచ్చిన అవకాశం.. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఓట్లు వేసి, ఖద్దర్ బట్టలు వేసుకునే అవకాశం ఇచ్చింది కలెక్షన్ల కోసం కాదని, సామాజిక బాధ్యతతో ప్రజా సేవ చేయడానికని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్‌లోని ఒకటో వార్డులో మంగళవారం రూ.కోటీ 62 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఫరూఖ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో విద్యను విధ్వంసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఫరూఖ్‌నగర్ ఉన్నత పాఠశాలకు రూ.65 లక్షలతో అదనపు గదుల నిర్మాణం, స్వచ్ఛంద సంస్థ సహకారంతో మరమ్మతులు చేయిస్తున్నామని తెలిపారు. పూర్వ విద్యార్థులు సైతం పాఠశాల అభివృద్ధి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునితారెడ్డి, ఎంఈవో మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మధన్‌మోహన్‌రెడ్డి, నాయకులు అగ్గనూరి విశ్వం, బాల్‌రాజ్‌గౌడ్, చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, జమ్రుద్‌ఖాన్, ఇబ్రహీం, శ్రీకాంత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, అశోక్, మసూద్‌ఖాన్ పాల్గొన్నారు.


బొంరాస్‌పేట్‌లో కరిగట్టు పనులు చేపట్టిన రైతులు

తాండూరు: భవానీనగర్ నంబర్ 1 స్కూల్ వద్ద రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు




పరిగిలోని బీసీ కాలనీలో వర్షపు నీరు


కొడంగల్: గౌరారంలో నీట మునిగిన పొలం


బషీరాబాద్: నవాల్గ నల్ల చెరువులోకి భారీగా వరద నీరు


బషీరాబాద్: జుంటివాగు చెక్‌డ్యాం వింగ్‌వాల్ కూలిపోవడంతో వృథాగా పోతున్న వరదనీరు

దౌల్తాబాద్: పొలంలో నిలిచిన వరద నీరు



వణికించిన వాన

(ఐదో పేజీ తరువాయి)

వరద నీరు చేరింది. ఇళ్లలోని కార్లు, ఆటోలు, బైకులు నీట మునిగాయి. చిలుక వాగు, కాగ్నా నది ఉధృతంగా ప్రవహించడంతో కళకళలాడింది. పలు కాలనీల్లో మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జేసీబీతో సహాయక చర్యలు చేపట్టారు.

కూలిన జుంటివాగు చెక్‌డ్యాం వాల్

బషీరాబాద్ మండల వ్యాప్తంగా లోతట్టు ప్రాంత పొలాలు, ప్రధాన, అంతర్గత రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఇంతకాలం బోసిపోయిన చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండి జలకళను సంతరించుకున్నాయి. జీవన్గి వద్ద గల కాగ్నానదిలో నిర్మించిన చెక్‌డ్యాం వరద నీటితో ఉధృతంగా ప్రవహించింది. బషీరాబాద్ మార్గంలోని జుంటివాగు ఉధృతంగా ప్రవహించినప్పటికీ చెక్‌డ్యాం వింగ్ వాల్ కూలిపోవడంతో నీరంతా వృథాగా పోయింది. దీంతో స్థానిక గ్రామాల రైతులు పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాది కాలం పాటు నీటితో కళకళలాడుతూ కనిపించే జుంటి వాగు నీరంతా వృథగా పోయి కళాహీనంగా మారిందని రైతులు వాపోయారు.

కొడంగల్‌లో 4 వేల ఎకరాలు..

కొడంగల్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 4 వేల ఎకరాలకుపైగా పత్తి, కంది, మినుము, పెసర పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కొడంగల్, బొంరాస్‌పేట్, దుద్యాల, దౌల్తాబాద్ మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. కొడంగల్ శివారు కోస్గి రోడ్డు మీదుగా బైపాస్ రోడ్డు వేయగా పక్కనున్న పంటలు నీటమునగడంతో అక్కడి రైతులు లబోదిబోమంటున్నారు. రోడ్డు వేసిన కాంట్రాక్టర్ నీరు వెళ్లేందుకు మట్టిని తొలగించకపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బొంరాస్‌పేట్ మండలంలో కురుస్తున్న వర్షాలతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. దౌల్తాబాద్ మండలంలో కురిసిన భారీ వర్షానికి పంట పొలాల్లో వరదనీరు చేరింది. దీంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. వరద నీరు నిలిచి ఉండటంతో పంట పొలాలు దెబ్బతిన్నాయని రైతులు వాపోయారు. దౌల్తాబాద్ మండలంలోని తిమ్మాయిపల్లి వాగు పొంగిపొర్లడంతో వరద సమీప పొలాలను ముంచేసింది.


కొడంగల్ రూరల్: గాంధీనగర్ పాఠశాల ఆవరణలో చేరిన వరద నీరు


తాండూరు: భవానీ నగర్‌లోకి వెళ్లే దారిలో వరద నీరు


పరిగి శివారులో ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువ

రవీంద్ర భారతిలో మాజీ సర్పంచ్‌కు ఘన సన్మానం



బేరి ఈశ్వర్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

మేడ్చల్ టౌన్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రవీంద్ర భారతిలో తెలంగాణ వైతాళికుడు మాజీ మంత్రి స్వర్గీయ సంఘం రెడ్డి సత్యానారాయణ(ముచ్చర్ల సత్తన్న) రాసిన పాట ఆవిష్కరణలో ప్రత్యేక ఆహ్వానంపై వెళ్లిన గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బేరి ఈశ్వర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో ఈశ్వర్ పాల్గొన్నారు. పలు సామాజిక కార్యక్రమాలతో గుర్తింపు పొందిన ఈశ్వర్‌ను సన్మానించటం పట్ల పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

త్వరలో మధ్యాహ్నం భోజన బిల్లులు

తాండూరు రూరల్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు త్వరలోనే బిల్లులు అందిస్తామని తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్య తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో గత ఏడాది అక్టోబర్ నెల నుంచి ఇప్పటి వరకు మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు గుడ్లకు సంబంధించి సుమారు రూ.6లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అట్టి పెండింగ్ బిల్లులు త్వరలోనే చెల్లించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతానికి మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సంబంధించి రూ.2లక్షలు మంజూరయ్యాయని చెప్పారు.

పీఆర్టీయూతోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

పెద్దేముల్, జూలై 22(ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ అన్నారు. పెద్దేముల్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు నవీన్‌కుమార్, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

తాండూరు రూరల్: అంతారం, గౌతాపూర్, జెడ్పీహెచ్ఎస్ చెంగోల్, చింతామణిపట్నం, పర్వతాపూర్, యూపీఎస్ అల్లాపూర్, చంద్రవంచ, జెడ్పీహెచ్ఎస్ కరన్‌కోట్, యూపీఎస్ సిరిగిరిపేట్ తదితర గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల పీఆర్టీయూ అధ్యక్షుడు జొన్నల వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

న్యాయపరంగానే ప్లాట్ కొనుగోలు

ఘట్‌కేసర్ రూరల్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): న్యాయపరంగా ప్లాట్ కొనుగోలు చేసి హెచ్‌ఎండీఏ అనుమతితో ఇంటి నిర్మాణం చేస్తుంటే కొందరు కాలనీవాసులు ఇబ్బందుల కు గురిచేస్తున్నారని బానోత్ బుజ్జి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ, కొర్రెముల సర్వేనెంబర్ 747, 750ల్లోని లక్ష్మీనగర్‌లో 433గజాల ప్లాటును పైసా పైసా కూడబెట్టి కొనుగోలు చేశానని మంగళవారం ఆమె విలేకర్ల సమావేశంలో తెలిపారు. తాను 2022లో ప్లాట్ కొనుగోలు చేసి తన కూతురుకు గిఫ్ట్‌డీడ్ చేసి, హెచ్‌ఎండీఏ అనుమతులు పొందినట్లు తెలిపారు. పోచారం మున్సిపాలిటీకి సెట్‌బ్యాక్ కోసం 15 శాతం స్థలాన్ని గిఫ్ట్‌డీడ్ చేసి, 10శాతం స్థలాన్ని మున్సిపాలిటీకి మార్టిగేజ్ చేసినట్లు తెలిపారు. తనని కొందరు కావాలనే బెదిరించి ప్లాట్‌ను ఆక్రమించాలని చూస్తున్నారని తెలిపారు. తనకు రక్షణ కల్పించి, ఆస్తిని కాపాడాలని కోరారు.

విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

(ఐదో పేజీ తరువాయి)

తెలియజేసేలా బోర్డులు ఉంచేలా చూడాలన్నారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, డీపీవో జయసుధ, వైద్య శాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, మున్సిపల్ కమిషనర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

కొడంగల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు సూచించారు. మంగళవారం కొడంగల్‌లో మున్సిపల్ నూతన భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం కొడంగల్‌లోని బాలాజీనగర్ కాలనీలో పర్యటించి వరద కాలువను పరిశీలించారు. అలాగే వేంకటేశ్వరస్వామి ఆలయంలో చివరి రోజు పవిత్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్‌కు సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి, ఎంపీడీవో ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతానంద్‌కు ఘన నివాళి

ఘట్‌కేసర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): సీపీఎం నేత, కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్‌కు సీపీఎం నాయకులు ఘట్‌కేసర్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘన నివాళులర్పించారు. సీపీఎం నాయకుడు యాదయ్య మాట్లాడుతూ.. వామపక్ష ఉద్యమానికి ఆయన చేసిన సేవలు మారువలేనివన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న గొప్ప నాయకుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సబిత, చంద్రమోహన్, ఇనాయిత్‌ఖాన్ పాల్గొన్నారు.

తాండూరు: తాండూరు పట్టణం అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం కేరళ మాజీ సీఎం అచ్యుతానంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు కే.చంద్రయ్య, సీఐటీయూ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


తాండూరు: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

అంధులకు తిరుమల దర్శనం కల్పిస్తాం

కొడంగల్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): అంధులు, దివ్యాంగులకు, పేదలకు తిరుమల తిరుపతి దర్శన భాగ్యం కల్పించడమే లక్ష్యంగా చుక్కాల చారిటబుల్ ట్రస్టు లక్ష్యమని చైర్మన్ వేణుకుమార్ అన్నారు. స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాల్లో పాల్గొన్నారు. సెప్టెంబరు 9న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర పరిధిలోని పలు నియోజకవర్గాలకు చెందిన 621 మంది అంధులను తిరుపతికి తీసుకెళ్లి దర్శనం కల్పిస్తామని తెలిపారు. సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడుల సొంత నియోజకవర్గాలు కొడంగల్, కుప్పం నుంచి అంధులను దర్శనానికి తీసుకెళ్తామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, ఆలయ ధర్మకర్తలు నందారం ప్రశాంత్, శ్రీనివాస్, రత్నం, ట్రస్టు సభ్యులు సంతోష్, హన్మయ్య, మధు, కిషోర్ తదితరులు ఉన్నారు.


అంధులతో మాట్లాడుతున్న వేణుకుమార్

వైభవంగా బోనాలు

తాండూరు రూరల్, జూలై 22, (ఆంధ్రజ్యోతి): ఆషాఢం ముగింపు సందర్భంగా తాండూరు మండల పరిధిలోని మిట్టబాస్పల్లిలో గ్రామ దేవత పోచమ్మకు భక్తి, శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం నుంచి మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా ఐనెల్లి శివారులోని కేజీబీవీలో మంగళవారం ఆషాఢం బోనాల చివరి రోజు సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సంప్రదాయ బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆశాలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు తిలోదకాలు!

(ఐదో పేజీ తరువాయి)

పాల్పతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు నీటితో క్యూరింగ్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి కాంట్రాక్టర్ల చేతివాటం తోడవటంతో అక్కడ నిర్మిస్తున్న భారీ మ్యాన్‌హోల్‌లు ఎప్పుడు కూలుతాయోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలు అతిక్రమించి నాణ్యతకు తిలోదకాలు ఇచ్చిన కాంట్రాక్టర్‌పై విచారణ చేపట్టి అతనిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం

మున్సిపాలిటీ పరిధిలోని దత్తాత్రేయ నగర్ కాలనీలోని ప్రధాన రోడ్డులో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఇసుకకు బదులు, డస్ట్‌వాడటం, క్యూరింగ్ చేయక పోవడంపై విచారణ జరిపి కాంట్రాక్టర్ చర్యలు తీసుకుంటాం. కాంట్రాక్టర్లు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు.

- రాజేశ్, కమిషనర్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ

పేదల సంక్షేమానికే పథకాలు

బొంరాస్‌పేట్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికే ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని రేగడిమైలారం గ్రామంలో మంగళవారం 19 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములు గౌడ్, అంజిల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, ఎంపీడీవో వెంకన్న గౌడ్, తహసీల్దార్ పద్మావతి, ఆర్ఐ శిరీష, అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు శ్రీశైలం, నర్సింహులు, మల్లేశం, కిష్టప్ప పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

కులకచర్ల, జూలై 22 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆయన మంగళవారం ఆస్పత్రిలో మాట్లాడుతూ కలుషితనీరు, ఆహారం తీసుకున్నప్పుడు వైరల్ ఫీవర్ వస్తుందన్నారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. చల్లటి ఆహార పదార్థాలు కాకుండా వేడి పదార్థాలను తీసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగితే మంచిదన్నారు. గ్రామాల్లో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటి పరిసరాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

కులకచర్ల, జూలై 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ పేదలకు అండగా ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కృషితో మండలంలోని అల్లాపూర్ తండాకు చెందిన లచ్చిరాంనాయక్‌కు మంజూరైన రూ.14,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రభూపాల్, గోపాల్, నందు, కృష్ణయ్య పాల్గొన్నారు.

హాజరు శాతాన్ని పెంచాలి

పరిగి, జూలై 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఎంఈవో గోపాల్ సూచించారు. మండల పరిధిలోని రంగాపూర్, మల్కాపూర్ పాఠశాలలను మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలల్లో మూమెంట్ రిజిస్టర్‌లో విద్యార్థుల ప్రగతినమోదు రికార్డులను నమోదు చేయాలని సూచించారు.

ఎమ్మెల్యే పరామర్శ

తాండూరు రూరల్, జూలై 22 (ఆంధ్రజ్యోతి) మైసమ్మ తండాలో అమ్మవారి జాతరకు వెళ్తూ గాయపడిన మహిళను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట డాక్టర్ సంపత్ కుమార్ ఉన్నారు.

సంక్షిప్తంగా..

నేడు కంటి వైద్య శిబిరం

జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి పరీక్షలతో పాటు ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ తీసుకురావాలన్నారు.

భవిత సెంటర్‌కు ఆటవస్తువులు

పరిగి: పరిగిలోని భవిత సెంటర్‌కు రూ.2లక్షల విలువచేసే ఆటవస్తువులు మంగళవారం అందాయి. అదేవిధంగా మంగళవారం పరిగి భవిత సెంటర్‌లో ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీ జ్యోతి, సీఆర్‌పీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన ఎస్ఐలు

తాండూరు: డివిజన్ పరిధిలోని కొత్తగా నియమితులైన ఎస్ఐలు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని కలిశారు. మంగళవారం తాండూరు రూరల్ సీఐ నగేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరన్‌కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్, యాలాల ఎస్ఐ విఠల్, బషీరాబాద్ ఎస్ఐ నూమాన్ అలీ, పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్‌లు కలిశారు.

నూతన ఎస్ఐకి సన్మానం

బషీరాబాద్: బషీరాబాద్ మండల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నుమన్‌అలీకి కాంగ్రెస్ నాయకులు పలువురు మంగళవారం శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, శ్రీకాంత్, మైనార్టీ నాయకులు అల్తాఫ్ యువకులు పాల్గొన్నారు.

మాజీ చైర్‌పర్సన్‌కు పరామర్శ

తాండూరు: తాండూరు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సునీతా సంపత్‌ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి.విఠల్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని పరామర్శించారు. మాజీ కౌన్సిలర్ సంగీతా ఠాకూర్ భర్త అజ్జు ఠాకూర్‌ను ఆయన పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింహులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శామీర్‌పేట: శామీర్‌పేట గ్రామ పరిధిలో చెట్ల నరికివేత కారణంగా బుధవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్‌పేట విద్యుత్ శాఖ ఏఈ రాఘవేంద్రరావు తెలిపారు. శామీర్‌పేట పరిధిలోని నల్సర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని పెద్దమ్మ కాలనీ, రాజీవ్ రహదారి హైవే రోడ్, కట్టమైసమ్మ ప్రాంతం, ఎమ్మార్వో కార్యాలయ ప్రాంతాల పరిధిలో, అలాగే బొమ్మరాశిపేట పరిధిలోని బొమ్మరాశిపేట, బాబాగూడ పరిధిల్లో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వెల్లడించారు.

స్వచ్ఛంద సేవలు అభినందనీయం

దుద్యాల: ఎంఈవో విజయరామారావు అల్లిఖాన్‌పల్లి పాఠశాలలో హరివిల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మురారి, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం 105మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఎంఈవో విజయరామారావు వారిని అభినందించారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

శామీర్‌పేట: శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాసం పురస్కరించుకొని అమ్మవారికి భక్తులు ఓడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. భక్తులు అన్నదానానికి సహకరించారు.

క్రైం కార్నర్

వీడిన మల్కాపూర్ హత్య కేసు మిస్టరీ

● మృతుడి భార్య, మామ హంతకులుగా నిర్ధారణ



వివరాలు వెల్లడిస్తున్న రూరల్ సీఐ నగేష్

తాండూరు రూరల్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో వ్యక్తి హత్యకేసు మిస్టరీ వీడింది. మృతుడి భార్య, మామ హంతకులని తాండూరు రూరల్ సీఐ నగేష్ వెల్లడించారు. తాండూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన రెడ్డిపల్లి వెంకటేశ్(32) భార్య జయశ్రీ, ఆమె తండ్రి చెవిటి పండరితో కలిసి హత్య చేశారని తెలిపారు. భార్య జయశ్రీ తరచూ ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతుందన్న అనుమానంతో తరచూ వెంకటేశ్ గొడవపడేవాడు. దీంతో ఆమె ఎలాగైనా వెంకటేశ్‌ను వదిలించుకోవాలన్న ఉద్దేశంతో తండ్రి చెవిటి పండరితో కలిసి హత్య చేసేందుకు పన్నాగం చేశారు. పథకం ప్రకారం తండ్రి, కూతురు ఇద్దరూ కలిసి ఆదివారం అర్థరాత్రి వెంకటేశ్ నిద్రిస్తున్న సమయంలో ఆయన గొంతుకు వైరు బిగించి హత్య చేసినట్లు తమ విచారణలో అంగీకరించినట్లు తెలిపారు. దీంతో ఇరువురిని ఏ-1 గా జయశ్రీ, ఏ-2 పండరిపై హత్య కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కరన్‌కోట్ ఎస్ఐ వినోద్, క్రైంపార్టీ పోలీసులు దస్తప్ప, నర్సింహులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో బంగారు గుండ్లు చోరీ


బాధితురాలు కమలమ్మ

మర్పల్లి, జూలై 22 (ఆంధ్రజ్యోతి): వృద్ధురాలికి మాయమాటలు చెప్పి మెడలోని 12గ్రాముల బంగారు గుండ్లు చోరీ చేశారు. ఈ ఘటన మర్పల్లి సంతలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కొత్లాపూర్ గ్రామానికి చెందిన కమలమ్మ మంగళవారం మర్పల్లి సంతలో కూరగాయల నిమిత్తం రాగా గమనించిన గుర్తు తెలియని వ్యక్తి కమలమ్మ దగ్గరికి వెళ్లి ఆమెను మాటల్లో పెట్టాడు. అన్నం తిన్నావా అని అడగగా తిన్నానని చెప్పింది. అయినా ఆ వ్యక్తి వినకుండా పక్కనే ఉన్న హోటల్ నుంచి అన్నం తీసుకొచ్చి కమలమ్మకు ఇచ్చాడు. అనంతరం కమలమ్మ మెడలో ఉన్న బంగారు గుండ్లు కవర్లో పెట్టుకోమని చెబుతూనే తన జేబులో ఉన్న ఓ కవర్ తీసి కమలమ్మకు ఇచ్చాడు. దీంతో కమలమ్మ ఆ కవర్ చుడుతుండగా ఆమెకు మాటల్లో పెట్టి ఆ కవరును తీసుకొని తన జేబులో ఉన్న శనిగల కవరును కమలమ్మ చేతిలో పెట్టాడు. ఎలాంటి అనుమానం రాకుండా అక్కడి నుంచి జారుకున్నాడు. తర్వాత కమలమ్మ ఆ కవరును తీసి చూడగా అందులో బంగారు గుండ్లు కనిపించలేదు. దీంతో ఆమె కంటతడి పెడుతూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా సంతలో మరో ఇద్దరి సెల్‌ఫోన్లు చోరీకి గురైనట్లు సమాచారం.

హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఇన్‌చార్జిగా రాజేందర్‌రెడ్డి

కొడంగల్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): దౌల్తాబాద్ మండలంలోని బాలంపేట్‌కు చెందిన పాలమూర్ రాజేందర్‌రెడ్డిని మానవహక్కులు, అవినీతి నిరోధక సంఘం జాతీయ అధ్యక్షుడు గుండారెడ్డి మల్లికార్జునరెడ్డి, జాతీయ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు. మంగళవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో పాలమూర్ రాజేందర్‌రెడ్డికి నియామకపత్రం అందించినట్లు ఆయన తలిపారు. రాజేందర్‌రెడ్డి తన నియామకం పట్ల అభినందనలు తెలిపారు.

పట్టా భూమిలో ఇంకుడు గుంత

మోమిన్‌పేట్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): మేకవనంపలిలో పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామానికి చెందిన వడ్ల సుశీల సర్వే నెం.150లో గల భూమిలో ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నా అట్టి భూమికి చెందిన యజమానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంకుడు గుంత తవ్వించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కుటుంబ సభ్యులు కార్యదర్శిని అడగగా అట్టి భూమి ప్రభుత్వ భూమి అని తవ్వించాను అని చెప్పారు. విషయం తెలుసుకున్న ఎంపీవో యాదగిరి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఇంకుడు గుంత తవ్వించడంతో ఎలాంటి నష్టం లేదని చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు జనసంచారం ఉండే ప్రాంతం కావడంతో ఇంకుడు గుంత తవ్వడంతో చుట్టు పక్కల కుటుంబాలకు ఇబ్బందికరంగా ఉందని కార్యదర్శికి, ఎంపీవో యాదగిరికి వివరించారు.

కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాకారం

దోమ, జూలై 22 (ఆంధ్రజ్యోతి): పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని లింగన్‌పల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం ఎల్లారెడ్డిపల్లి మంగళవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గోపాల్, నర్సింహులు, రాములు, ఎండీ.సిరాజ్, సుగుణమ్మ, కాంగ్రెస్ నాయకులు వెంకట్, వెంకట్రాములు, ఎండీ.గౌస్, దస్తయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బొంరాస్‌పేట్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో మొక్కలు నాటారు. ప్రతీఒక్కరు మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా ప్రతీ ఇంటికి ఐదు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, బాల్‌రాజ్‌గౌడ్, హనీఫ్, అర్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వేడి భోజనం అందించాలి

కులకచర్ల, జూలై 22 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత సీజన్‌లో విద్యార్థులకు వేడి భోజనం అందించాలని ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని బండవెల్కిచర్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. భోజనం తయారీ వస్తువులను పరిశీలించారు. మండలంలోని అన్నీ పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కూరగాయలు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ బాల వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి రూ.5లక్షలు


నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్‌లోని లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం కార్యాలయ భవన నిర్మాణానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి రూ.5లక్షలు అందజేశారు. బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం సంఘం సభ్యులు ఆయనను కలిసి నగదును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, రఘు, నర్సింగరావు, శంకర్, అర్జున్, అంజయ్య, నగేశ్, కమలాకర్ పాల్గొన్నారు.